సర్కారు బడులు సక్సెస్

పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రగతి సాధించారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు దీటుగా సత్తా చాటారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేసి, కార్పొరేట్‌కు ప్రాధాన్యమిస్తే .. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గవర్నమెంట్ స్కూళ్లకు కోట్లాది రూపాయలతో సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యున్నత ప్రమాణాలతో బోధనకు ప్రాధాన్యం ఇవ్వడంతో విద్యార్థులు వాటిని వినియోగించుకుని ప్రతిభ కనబరిచారు. పాఠశాలల ఉత్తీర్ణత శాతం కూడా అనూహ్యంగా పెరిగింది. దానికి నిదర్శనం సోమవారం విడుదలైన పరీక్ష ఫలితాలే..


లోహిత (578)


తేజశ్రీ (577)


అంజలి (576)


బాల పరిమళ (572)


సాయి వర్ధన్ (570)


శివ సాయి (565)


నేహా కుమారి (564)


నందిని (562)


పల్లెల హారిక (563)


చరణ్ సాయి (562)


దుర్గారెడ్డి (563)

- 'పది'లో అద్భుత ఫలితాలు
- 'కార్పొరేట్'కు దీటుగా రాణించిన విద్యార్థులు
- 'నాడు–నేడు'తో స్పష్టమైన మార్పు
- తల్లిదండ్రుల హర్షాతిరేకాలు

గాజువాక : పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి పలువురి మన్ననలను అందుకుంటున్నారు. గాజువాక మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అగనంపూడి పాఠశాల 584 మార్కులను సాధించి మొదటి స్థానంలో నిలవగా, అక్కిరెడ్డిపాలెం పాఠశాల 563 మార్కులతో ఆఖరి స్థానంలో ఉంది. ఉత్తీర్ణతలో మింది హైస్కూల్ మొదటి స్థానంలో, గాజువాక హైస్కూల్ 70.87 శాతంతో ఆఖరి స్థానంలోను నిలిచాయి.

యారాడ హైస్కూల్ 88.57 శాతం, అక్కిరెడ్డిపాలెం 79.49 శాతం, కణితి హైస్కూల్ 74.12 శాతం, అగనంపూడి 72.89 శాతం ఫలితాలను సాధించినట్లు గాజువాక మండల విద్యాశాఖాధికారి ఎం.సునీత తెలిపారు.

గాజువాక హైస్కూల్లో 70.87 శాతం

గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ ఏడాది పరీక్షలకు 412 మంది విద్యార్థులు హాజరు కాగా 292 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో 70.87 శాతం ఉత్తీర్ణత శాతం సాధించడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది పరీక్ష ఫలితాల్లో 49 శాతంతో సరిపెట్టుకున్న ఈ పాఠశాల ఈ ఏడాది మంచి ఫలితాలను సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయ ప్రశాంతి తెలిపారు. కాగా, 600 మార్కులకు గాను ముప్పిడి లోహిత 578 మార్కులు, మడక తేజశ్రీ 577 మార్కులు, పట్నాన అంజలి 576 మార్కులు, పోలిశెట్టి బాల పరిమళ 572 మార్కులను సాధించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు.

విద్యార్థుల విజయకేతనం

పెదగంట్యాడ: టెన్త్ ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 324 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 254 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో శివలంక పృథ్వి 575/600, గాయత్రి రమ్య 574/600, మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో మొత్తం 75 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ తెలిపారు.

- యారాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా 31 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో పి.ఆదిత్య 579 మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో మొత్తం 88.5 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తెలిపారు.
- ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 133 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 112 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో దుర్గారెడ్డి 563 మార్కులు సాధించాడు. ఈ పాఠశాలలో మొత్తం 84.21 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రమీల తెలిపారు.
- గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 78 విద్యార్థులు పరీక్షలు రాయగా 63 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో జేమ్స్‌పాల్ 537 మార్కులు సాధించాడు. ఈ పాఠశాలలో మొత్తం 80.7 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇన్‌చార్జి రాజారావు తెలిపారు.

లంకెలపాలెం హైస్కూల్లో 93శాతం ఉత్తీర్ణత

అగనంపూడి: లంకెలపాలెం జెడ్పీ హైస్కూల్ నుంచి 111 మంది విదార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో 103 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు తెలిపారు. 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. గరికపాటి హర్ష శివ సాయి వర్ధన్ 570 మార్కులు సాధించాడన్నారు. 29 మంది 5 వందలకు పైగా మార్కులు సాధించారన్నారు.

మెరిసిన వనసాహితి


వన సాహితి (584)

అగనంపూడి: పదో తరగతి పరీక్షల్లో అగనంపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని వన సాహితి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 584 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం కృష్ణారావు తెలిపారు. పాఠశాల నుంచి 166 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో 121 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బలగ సమీరాకు 567 మార్కులు, మునగపాక రాకేష్‌కు 547 మార్కులు వచ్చాయన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న గాజువాక ప్రధానోపాధ్యాయిని విజయ ప్రశాంతి


నడుపూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్

పెదముషిడివాడ హైస్కూల్లో 98 శాతం..

పెదముషిడివాడ పాఠశాల నుంచి 97 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 95 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని హెచ్‌ఎం కృష్ణ చెప్పారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. వీరిలో జి.సాయి సింధు 573 మార్కులు, విజయదుర్గ 571, పూజిత–569 మార్కులతో ఉత్తీర్ణులయ్యారన్నారు.

- ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీ లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 31 మంది పాసైనట్లు హెచ్‌ఎం అమ్మాజీ తెలిపారు. ఎం.దివ్య 569 మార్కులు, యు.హర్షని 568, షేక్ హసీనా 562 మార్కులు సాధించినట్లు తెలియజేశారు.

పినమడక హైస్కూల్లో శత శాతం..

అగనంపూడి నిర్వాసిత కాలనీ పినమడక జెడ్పీ హైస్కూల్ నుంచి 12 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరంతా ఉత్తీర్ణులయ్యారని పాఠశాల కమిటీ చైర్మన్ తెలిపారు.

కణితి హైస్కూల్లో..

కూర్మన్నపాలెం: కణితి జెడ్పీ హైస్కూల్లో మొత్తం 232 మంది పరీక్షలు రాయగా, వీరిలో 169 మంది ఉత్తీర్ణులయ్యారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 18 మంది ఉన్నారు. వారిలో మహాలక్ష్మి 574 మార్కులు, దాసరి ధరణి 573 మార్కులు, ఉదయ్‌కిరణ్ 555 మార్కులు సాధించారని హెచ్‌ఎం సూర్యప్రకాశరావు తెలిపారు.

ఫలితాల్లో అనూహ్య వృద్ధి

పాఠశాల	2022-23	2023-24
నడుపూరు జెడ్పీ హైస్కూల్	63.4	75
యారాడ జెడ్పీ హైస్కూల్	69	88.5
ఇస్లాంపేట జెడ్పీ హైస్కూల్	63.3	84.27
గంగవరం జెడ్పీ హైస్కూల్	45	80.7
గాజువాక జెడ్పీ హైస్కూల్	49	70.87
కణితి జెడ్పీ హైస్కూల్	51	74
మింది జెడ్పీ హైస్కూల్	76.77	93.12
అక్కిరెడ్డిపాలెం జెడ్పీ హైస్కూల్	69	79

మింది హైస్కూల్లో 93.12 శాతం ఉత్తీర్ణత

అక్కిరెడ్డిపాలెం: టెన్త్ ఫలితాల్లో మింది హైస్కూల్ 93.12 శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల నుంచి 131 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 122 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయుడు పి.వి.ఎస్.ఎస్.ఎస్.ఆంజనేయ తెలిపారు. వారిలో మరిశర్ల శివ సాయి 565 మార్కులు, నేహా కుమారి 564 మార్కులు, చిక్కం నందిని 562 మార్కులు సాధించినట్లు చెప్పారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 20 మంది ఉన్నారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

- 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 117 మంది పరీక్షకు హాజరు కాగా, 93 మంది ఉత్తీర్ణులయ్యారని హెచ్‌ఎం ఎం.ఎల్.ఎస్. కాంతం తెలిపారు. 79 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు చెప్పారు. వారిలో పల్లెల హారిక 563 మార్కులు, సాడి చరణ్ తేజ 562 మార్కులు, కె.మనస్విని 561 మార్కులు సాధించారన్నారు. 500 మార్కులు పైగా సాధించిన వారు 17 మంది ఉన్నారని ఆమె తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.


అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం కాంతం

రోజుకు 15 గంటలకు పైగా చదివా..



నేను రోజుకు 15 గంటలకు పైగా చదివే వాడిని. ఉపాధ్యాయులు చెప్పిన విధంగా సాధన చేశాను. ఏ రోజు చెప్పిన పాఠ్యాంశాలు అదే రోజు పూర్తి చేసేవాడిని. మా పాఠశాలలో సదుపాయాలు, బోధన బాగున్నాయి. ఉపాధ్యాయుల గైడెన్స్, సహకారం వల్లే ఈ మార్కులు సాధించగలిగాను. నాన్న రాము డ్రైవర్‌గా పని చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయి, నాన్న ఆశ నెరవేర్చాలి.

– పి.ఆదిత్య (579), యారాడ జెడ్పీ హైస్కూల్

కంప్యూటర్ ఇంజినీర్ అవుతా



మా నాన్న సత్యారావు కాంట్రాక్ట్ కార్మికుడు. నన్ను బాగా చదివించాలని మా నాన్న ఆకాంక్ష. నాకు కంప్యూటర్ ఇంజినీర్ కావాలని ఉంది. మా పాఠశాలలో ఎంతో మంచి వాతావరణం ఉండేది. టీచర్లు ఎంతో చక్కగా బోధించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలు రాయించడం ఇలా.. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇంకా ఎక్కువ శ్రమించాను. మంచి మార్కులు రావడం ఆనందంగా ఉంది.

– పృథ్వి (575), నడుపూరు జెడ్పీ హైస్కూల్

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే..



మాది పెదగంట్యాడ మండలం వెంపళ్లనగర్. నాన్న చిన్నారావు కార్పెంటర్. మా స్కూల్లో ఉపాధ్యాయులు మా చదువుపై ఎంతో శ్రద్ధ చూపేవారు. రోజూ స్పెషల్ క్లాసులు, పరీక్షలు నిర్వహించడంతో పాటు రాత్రిళ్లు ఇంటికి కూడా వచ్చి మేం చదువుతున్నామా లేదా అని పరిశీలించే వారు. సబ్జెక్టులో ఏ డౌట్ ఉన్నా వెంటనే వివరణ ఇచ్చేవారు. వారి ప్రోత్సాహం వల్లనే ఈ మార్కులు సాధించగలిగాను. నాకు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలని ఉంది.

– గాయత్రి రమ్య (574), నడుపూరు జెడ్పీ హైస్కూల్

ఐఏఎస్ కావాలని ఆకాంక్ష



పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్న రాము సినర్జీస్ కంపెనీలో ప్రైవేట్ వర్కర్. మా అమ్మ సుజాత సాధారణ గృహిణి. మా ఉపాధ్యాయులు మమ్మల్ని ఎంతో ప్రోత్సహించారు. ప్రతీ విద్యార్థి మీద వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం, గ్రాండ్ టెస్టులు నిర్వహించడం వంటి చర్యలు తీసుకోవడం వల్ల ఈ మార్కులు సాధించగలిగాను. భవిష్యత్తులో ఇంకా మంచిగా చదువుకుని ఐఏఎస్ అధికారి అయి, దేశానికి నిస్వార్థంగా సేవ చేయాలనేది నా ఆకాంక్ష.

– కె.ఎస్.కె.మహాలక్ష్మి (574), కణితి హైస్కూల్

నాన్న కష్టం తీర్చాలి



మా నాన్న పెయింటర్‌గా పని చేస్తూ నన్ను కష్టపడి చదివిస్తున్నారు. మా అమ్మ లక్ష్మి గృహిణి. మా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో టెన్త్‌లో మంచి మార్కులు వచ్చాయి. బాగా చదువుకుని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలని ఆశయం. మంచి ఉద్యోగం చేస్తూ అమ్మా నాన్నలను బాగా చూసుకోవాలని ఉంది.

– దాసరి ధరణి (573), కణితి హైస్కూల్

క్లుప్తంగా

మరో రెండు నామినేషన్లు

గాజువాక : సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తాజాగా మరో ఇద్దరు అభ్యర్థులు సోమవారం తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా నందికోళ్ల అప్పారావు, స్వతంత్ర అభ్యర్థిగా కాండ్రేగుల ఆదినారాయణ నామినేషన్ పత్రాలను అందజేసినట్టు రిటర్నింగ్ అధికారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడు సోమవారం తన మూడో సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ నెల 20న నామినేషన్ వేసిన ఆయన రెండు సెట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన మరో సెట్ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. దీంతో గాజువాక నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏడుగురు అభ్యర్థులు, తొమ్మిది నామినేషన్ పత్రాలు వచ్చాయని ఆర్వో తెలియజేశారు.

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన


జగ్గు జంక్షన్–గోపాలరెడ్డి నగర్ రోడ్డు డివైడర్ మధ్య కట్టిన టీడీపీ జెండాలు

గాజువాక : గాజువాకలో టీడీపీ కూటమి నాయకులకు ఎన్నికల సంఘం నిబంధనలంటే లెక్క లేకుండా పోయింది. ప్రభుత్వ ఆస్తులపై ఎటువంటి జెండాలను, ఫ్లెక్సీలను కట్టరాదన్న ఎన్నికల కమిషన్ ఆదేశాలను 76వ వార్డులో ఉల్లంఘించారు. జనసేన నాయకుడు కాతా బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా జగ్గు జంక్షన్ నుంచి గోపాలరెడ్డి నగర్ వరకు గల రోడ్ డివైడర్‌పై ఏర్పాటు చేసిన చెట్లకు, విద్యుత్ స్తంభాలకు లెక్కలేనన్ని టీడీపీ జెండాలను కట్టి ప్రచారం చేశారు. ఈ విషయంపై కొంతమంది స్థానికులు గాజువాక రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

'స్టీల్‌ప్లాంట్‌పై గంగవరం పోర్టు నిర్లక్ష్య వైఖరి'

ఉక్కునగరం: అదానీ గంగవరం పోర్టు స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేయాలని చూస్తోందని స్టీల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు ఆరోపించారు. సెంట్రల్ స్టోర్స్ కూడలి వద్ద జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోర్టు కార్మికులు పన్నెండు రోజులుగా సమ్మె చేస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదన్నారు. పోర్టులో లక్షల టన్నులు బొగ్గు ఉండిపోయిందన్నారు. కలెక్టర్, పోలీసుల సహకారంతో కోల్ తరలింపు అవకాశం కల్పించినా గంగవరం పోర్టు యాజమాన్యం సహకరించలేదన్నారు. కోక్‌ఓవెన్స్ బ్యాటరీలకు డ్యామేజి జరిగితే ప్రమాదకమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గంగవరం పోర్టు నుంచి కోల్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్.ఎ. నాయుడు, గోపాలరాజు, ప్రభాకరరెడ్డి, కొమ్ము ప్రసాద్, డి.మోహన్, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం


హైస్కూల్ రోడ్డులో ప్రచారం చేస్తున్న జేసీఎస్ కన్వీనర్లు ఇల్లపు ప్రసాద్, రామచంద్రరాజు

అగనంపూడి: సంక్షేమ పథకాల కొనసాగింపు, అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పార్టీ గాజువాక జేసీఎస్–2 కన్వీనర్ ఇల్లపు ప్రసాద్, కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు కోరారు. అగనంపూడి హైస్కూల్ రోడ్డులో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నక్కా రమణబాబు, వార్డు యూత్ అధ్యక్షుడు పెదిరెడ్ల హరీష్, దాసరి సత్యవేణి పాల్గొన్నారు.

- 18వ బూత్ ప్రాంతంలోని కొండయ్యవలసలో పార్టీ సీనియర్ నాయకుడు బలిరెడ్డి శ్రీను ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.
- 85వ వార్డు పెదమడకలో వైఎస్సార్‌సీపీ తరఫున దువ్వాడ రైల్వే స్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ సభ్యుడు కొలిపాక అప్పారావు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు బళ్ల పైడిరాజు, గణేష్, సతీష్, వెంకటరమణ పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి

- పార్టీ శ్రేణులకు గాజువాక వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్ పిలుపు


నడుపూరు ఉక్కు కళావేదికలో సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

పెదగంట్యాడ: గాజువాక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఈ నెల 24న నామినేషన్ వేస్తున్నాని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని గుడివాడ అమర్‌నాథ్ కోరారు. 76వ వార్డు నడుపూరులోని ఉక్కు కళావేదికలో పార్టీ నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, గాజువాక నియోజకవర్గ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు రంబ నారాయణమూర్తి, చిక్కా సత్యనారాయణ, మంత్రి శంకరనారాయణ, కులుకూరి మంగరాజు, శ్రీరామ్, రమణ, కె.పెంటారావు, రామారావు పాల్గొన్నారు.

- వైఎస్సార్ సీపీ 75వ వార్డు ఇన్‌చార్జి గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పెదగంట్యాడలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడారు. నామినేషన్‌కు అందరూ తరలి రావాలన్నారు. తిప్పల దేవన్‌రెడ్డి, మార్పుపూడి పరదేశి, కొయ్య భారతి, గురుమూర్తి, గోవిందరాజు, వెంకటేష్, గొందేశి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

66వ వార్డులో టీడీపీకి ఎదురుదెబ్బ

- వైఎస్సార్‌సీపీలోకి 'యాదవ' నాయకుడు జోగ సత్యనారాయణ
- 20 కుటుంబాలతో పార్టీలో చేరిక


జోగా సత్యానారాయణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న అమర్‌నాథ్

గాజువాక : గాజువాకలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన అనేకమంది కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నేపథ్యంలో తాజాగా 66వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. టీడీపీకి ఎన్నో ఏళ్లుగా సేవలు అందించిన సీనియర్ నాయకుడు, యాదవ సామాజిక వర్గానికి చెందిన జోగా సత్యనారాయణ 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆయనకు పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సత్యనారాయణ మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు వైఎస్సార్‌సీపీలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తున్నాయని, జగన్ మోహన్‌రెడ్డి విధానాలకు ఆకర్షితులపై పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఆయనతోపాటు మరో 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్.ఎం.డి.గౌస్, స్థానిక నాయకులు రెడ్డి జగన్నాథం, అలియా నురాని, పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, షౌకత్ ఆలీ, షఫీ, ఖాజా, సత్యనారాయణ, ఫజిల్, దుబాయ్ బాషా, మోతి, దేముడుబాబు, షాహిద్, శివ, మహేష్ పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రజల ఆకాంక్ష


86వ వార్డు ప్రజలతో మాట్లాడుతున్న అమర్‌నాథ్

కూర్మన్నపాలెం: ఐదేళ్ల పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. అందుకే ఆయనే మళ్లీ సీఎం కావాలని రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరూ కోరుతున్నారన్నారు. 86వ వార్డు ఫకీర్‌తకియాలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వికేంద్రీకరణతో ప్రజలకు పాలన చేరువైందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంతో పారిశ్రామికాభివృద్ధి వేగవంతమైందన్నారు. పార్టీలో పని చేస్తున్న వారికి సముచిత స్థానం కల్పిస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గాజువాక అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వీవీఎస్‌ఎం రాజా, వార్డు అధ్యక్షుడు వెలుగుల పరశురాముడు, చేగొండి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్‌పట్నాయక్, వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మలమ్మ, మాటూరి శ్రీనివాసరావు, చిట్టి దేముడు, అల్లావుద్దీన్, లారా, పరదేశి, లక్ష్మణ్, రెహమాన్, నజీర్, కన్వీనర్లు బాలకృష్ణ, ఖాసిం, వరలక్ష్మి, దేవా, పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కార్మికులకు అన్నదానం

పెదగంట్యాడ: గత 13 రోజులుగా గంగవరం పోర్టు వంతెన వద్ద ఆందోళనలో ఉన్న నిర్వాసిత కార్మికులకు విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘ కోశాధికారి సమ్మిడి ఆనందరావు ఆర్థిక సహకారంతో సోమవారం అన్నదానం చేశారు. మొత్తం 500 మంది కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

అమర్‌నాథ్‌కు పెరుగుతున్న మద్దతు


మంత్రి అమర్‌నాథ్‌ను సత్కరిస్తున్న గాజువాక కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు


గుడివాడ అప్పలరామ్మూర్తికి పుష్పగుచ్ఛాలు అందిస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్ర మంత్రి, గాజువాక వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు వివిధ సంఘాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో గాజువాక కబడ్డీ అసోసియేషన్ అమర్‌నాథ్‌కు సంఘీభావం తెలిపింది. మిందిలోని మంత్రి నివాసంలో విశాఖపట్నం కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సీనియర్ కబడ్డీ ప్లేయర్ మొల్లి చిన్న ఆధ్వర్యంలో సుమారు 20 కబడ్డీ అసోసియేషన్ల క్రీడాకారులు ఆయన్ను కలిసి, సంఘీభావం తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు కారి లక్ష్మణరావు, ఎన్.తేజ, మొల్లి అప్పలరాజు, పోలయ్య, అనీల్, ఉరుకూటి సింహాద్రి, సందీప్, శ్రావణ్ పాల్గొన్నారు.

తెలగ బలిజ సంఘాల సంఘీభావం

68వ వార్డు గుడివాడ అప్పన్నకాలనీ, బొజ్జన్నకొండ, రాంనగర్‌కు చెందిన శ్రీ పైడిమాంబ తెలగ, బలిజ సంక్షేమ సంఘం సభ్యులు అమర్‌నాథ్‌కు మద్దతు తెలిపారు. మింది గుడివాడ అప్పన్న కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన సంక్షేమ సంఘాల సమావేశంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తిని కలిసిన తెలగ, బలిజ సంక్షేమ సంఘాల ప్రతినిధులు అమర్‌నాథ్‌కు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈటి శ్యామలరావు, గుడివాడ వెంకటరావు, అరికట్ల సూర్యనారాయణ, రవి, భాస్కరరావు, పలిశెట్టి సన్యాసిరావు, అంబటి విజయభాస్కర్, ప్రగడ వీరబాబు, పలిశెట్టి రామారావు, బుంగ అచ్యుతరావు, జనార్ధనరావు, పోతుల కృష్ణ, ఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'టెన్త్'లో మెరిసిన 'శ్రీ చైతన్య'

శ్రీ చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో మెరిశారు. తమ పాఠశాల విద్యార్థి 593 మార్కులతో ఉత్తీర్ణత సాధించగా ఐదుగురు విద్యార్థులు 590 మార్కులు, 15 మంది 580 మార్కులు, 390 మంది విద్యార్థులు 570 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ఏజీఎం ఎం.వి.సురేష్, ప్రిన్సిపాళ్లు కామాక్షి, అరుణ కుమారి తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

'రవీంద్ర భారతి' విద్యార్థుల ప్రతిభ

గాజువాక : స్థానిక రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులను సాధించారు. సందీప్ 589 మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఆర్. కవిత తెలిపారు.


విజయసంకేతం చూపిస్తున్న రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు

'చలపతి' విజయకేతనం

గాజువాక : టెన్త్ ఫలితాల్లో స్థానిక చలపతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. వారిలో ఆయుష్ కుమార్ 591 మార్కులు సాధించగా 96 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులతో ఉత్తీర్ణులైనట్టు పాఠశాల చైర్మన్ ఎ.బాలరెడ్డి తెలిపారు.

- స్థానిక విజ్ఞాన్స్ హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 25 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను, 20 మంది 400కు పైగా మార్కులను సాధించినట్టు స్కూల్ ప్రిన్సిపాల్ కౌసర్ పర్వీన్ తెలిపారు.
- భాష్యం స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. డి.ధనుష్క, ఎం.జోసెఫ్ 584 మార్కులు సాధించగా, 22మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల జోనల్ ఇన్‌చార్జి జి.వి.ఆంజనేయులు తెలిపారు.

'ఏబీఎస్' జయపతాక

అగనంపూడి: అగనంపూడి దరి ఏబీఎస్ పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ కొండయ్య తెలిపారు. శ్రీనిధి 586, ధనుంజయ్ 583, ఎం.జ్యోత్స్నవి 582, ఎం.పల్లవి 581 మార్కులు సాధించినట్లు చెప్పారు.

అమర్ గెలుపుతో మరింత అభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ లతీష్

అక్కిరెడ్డిపాలెం: గాజువాక వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం అని 68వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ కోరారు. 69వ వార్డు నాతయ్యపాలెంలో వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు నివాసంలో నాతయ్యపాలెం సచివాలయం–2 మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాల ద్వారా ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. పార్టీ అభ్యర్థి అమర్‌నాథ్ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తారన్నారు. అటువంటి నాయకుడిని ఎన్నుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 24న అమర్‌నాథ్ నామినేషన్‌కు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కరణంరెడ్డి శ్రీనివాసరావు, గోపిశెట్టి నూకరాజు, ఆకుల ఉపమాక, అక్కిరెడ్డి నర్సింగరావు, పి. బాలు తదితరులు పాల్గొన్నారు.